భావిలోకి వెలుగులోకి వస్తాయేమో.

పోటీలో ఎన్నికైన నవలు, కథలు, ఎంతో మంచి సాహిత్యవేత్తలు, ఎడిటర్ల ఎన్నికపై ప్రచురింపబడినవాటినికూడా. అం ఏముంది, ఏమిటుందని ప్రైజు ఇచ్చారు, ఉత్తచెత్త అంటుంటున్నారే కాని అంతమంది ఎన్నిక చేసిన కథ, దానిలో దేనికి ప్రాధాన్య మిచ్చారు? ఎందువల్ల ప్రయిజు వచ్చిందని? దానిలో ఉన్న అర్హతను గ్రహించడానికి ప్రయత్నించాలే కాని దుయ్యబట్టడానికి ప్రయత్నించరాదు.

ఇక పోతే వెరైటీ! వెరైటీ కావాలనీ, సినిమాల్లోనూ, రచనల్లోనూ ఉండటం లేదని అంటున్నారు. కానీ వెరైటీ అంటే ఏమిటి? సృష్టిలోనే లేదే వెరైటీ? సూర్యుడు, రాత్రి చంద్రుడు పగలూ ఉదయిస్తున్నారా? ఆది నుంచి స్త్రీ పురుష బంధంనుంచే సృష్టి మొదలౌతుంది కదా? అటువంటిది సృష్టిలోనే లేని వెరైటీ ఎక్కడనుంచి వస్తుంది? రచయిత తాను చూసినవి, అనుభవాలు లేక ఊహానాశక్తికిమించి అదైనా వాస్తవంగానే ఆలోచించి రాస్తాడు. కానీ వేరేమీ వ్రాయలేడు కదా? విప్లవాత్మకం లేక సాంసారికం, ప్రేమ కథలు అవేనా అని దుయ్యబట్టడం. ఈ విషయాలే ఎంత రాసినా అయినపుడు వెరైటీ ఏముంటుంది?

కాబట్టి రచనలోని ఆదర్శం ఏమిటి? లేక రచయిత ఏమి చెప్పదలచుకున్నాడు? ఎంతవరకు కృతకృత్యుడయ్యాడు అనీ ఆలోచించాలి. మనకి అసమంజసంగా ఉన్నవి రచయిత, లేదా ఇతరుల దృష్టిలో మంజసమేమో అని కూడా అన్నివైపులనుంచి ఆలోచించి విమర్శించడం శ్రేయోదాయకం.

—శ్రీమతి నందివాడ పద్మావతి,

# రాలిన పువ్వు

* రచన : శ్రీమతి కాళ్ళ శ్రీలక్ష్మి *

నల్లనయిన ఆకాశంలోంచి! నక్షత్రాలు మిలమిలా మెరుస్తూ భూలోకంవైపు చూస్తున్నాయి. అదిగో! అక్కడ వెన్నెలంతా కేంద్రీకృతమైనట్టుగా కనిపిస్తున్నది. ఎక్కడ చూసినా వెలుగు ఎవరి కళ్ళలో చూసినా ఆనందం...ఆ పచ్చని పందిరిక్రింద నూత్న శోభలలో మెరుస్తున్న వధూవరులు కూర్చున్నారు... చుట్టూ ఆలంబ్రాలు పట్టుకుని పెద్దలు! పందిరికి ఆవలవైపు పన్నాయి వాయిద్య కాండ్ర చాతుర్యం చూపుతున్నారు. వుండివుండి పెండ్లి పెద్దల పురమాయింపులు...ఆ పందిర్లో పట్టు చీరల రెపరెపలకు! పొందూరు పంచెల గర, గర లకూ మితంలేదు!

"మాంగల్యం తంతునాం" కంగుమని పురోహితుడు శివశంకర శాస్త్రిగారి గొంతు మ్రోగుతోంది. అందరూ వూపిరిని బిగపట్టి వధూవరుల వంక చూస్తున్నారు!... వరుడు వధువు మెడలో తాళి కట్టాడు...అప్పటివరకు వధూవరులుగా వ్యవహరింపబడుతున్నవాళ్ళు ఇప్పుడు ...భార్యాభర్తలు, దంపతులు, జీవితం అనే బండికి రెండు చక్రాలు...విధవ బామ్మలు తమగతానుభవాల్ని చచ్చి స్వర్గాన్నవున్న తాతలను తలచుకొని ముక్కులు చీదుకుంటున్నారు...మధ్యవయస్కులయిన భర్తలు భార్యలవైపు, భార్యలు భర్తలవైపు చూసి కళ్ళతో నవ్వుకుని!...గతాన్ని స్మరిస్తున్నారు... పెళ్ళి కాని పిల్లలు! వారే నూతన వధూవరులుగా ఊహించుకుని సిగ్గులలో మొగ్గలై, మెలికలు తిరుగుతున్నారు.

పురోహితుని ఆదేశానుశారం వరుడు జాలకర్ర బెల్లం వధువు తలపైవుంచాడు...అంతే వరుని గుండెలు వేగంగా కొట్టుకున్నాయి, శరీరంలో వెయ్యివాట్ల విద్యుత్తు ప్రసరిస్తున్నట్లుంది...తలపై వుంచిన కుడి చెయ్యితో ప్రారంభమైన తిమ్మిరి శరీరమంతా ప్రాకింది ...తప్పని సరియై చెయ్యి వెనక్కు తీసుకున్నాడు.

అది మొదటి రాత్రి. జీవితంలో మొదటిసారిగా భార్యాభర్తల సంఘమ స్థలం. అప్పటివరకూ వంకర టింకరలుగా పాడుతున్న వీణ తీగలు, శృతిచేసి, లయ బద్ధంగా పాడుకునె వేళ...పాన్పుమీద పండుకున్న వరుడి మనసులో కోటి వీణలు ఆలాపన చేస్తున్నాయి...కోటికోర్కెలు పురివిప్పి ఆడుతున్నాయి ...సువాసనల గుభాళింపులు...సిగ్గుగా దొంగచాటుగా చూస్తున్న నక్షత్రాలు, చంద్రుడి రాకతో ప్రక్కకు తప్పుకుని! అతడికి అవకాశమిచ్చాయి...ఆ మల్లెలమీద ఆ పాన్పుమీద పడుతున్న వెన్నెల వరుడి మనసుని మరింత తెల్లగా చేస్తున్నది...క్షణక్షణానికి ఎక్కు వౌతున్న వెన్నెల వరుడి తలపుల్ని ఎక్కువచేస్తున్నది.

తలుపుల అవతల ముత్తయిదువుల కలకల ధ్వనులు, మెల్లనైన పరిహాసములు, సన్నని పదమంజారముల ధ్వని, గదిలోకి మెల్లగా, మత్తుగా ప్రవేశించిన మంచి గంధ పరిమళం...తలుపులు వేసినచప్పుడు, గొల్లుమన్న ఆడ వారి నవ్వులు, గోళ్ళంపెట్టినచప్పుడు.

రెండు పదులపూర్వ జీవితంలో ఎప్పుడూ పలు కరించుకుని, స్పందించని హృదయాలు కలైకకు వేచి యున్నాయి...తలను వంచి తలుపు వద్దనే నిలువబడి యున్న ఆ యువతి అందం వర్ణనాతీతం! తదేకంగా వధువువైపు చూస్తున్న వరుడి హృదయంలో రాగ విపంచికలు చిందులేస్తున్నాయి!...మనసనె వీణను ఎవ్వరో మీటుతున్నారు...ఇంతవరకూ చూచిన చంద్రు డికి సిగ్గువేసికాబోలు ప్రక్కకి తప్పుకున్నాడు...కాని కొన్ని కొంటె తారకలు దొంగచూపులు చూస్తు న్నాయి...కిటికీ ప్రక్కనుండి చూస్తున్న పున్నాగ పువ్వులు సిగ్గుతో ముడుచుకుని మునిపంటితో పెదవులు అదిమిపట్టి నవ్వుకుంటున్నాయి.

కాని అంత అహ్లాదకర వాతావరణంలో! ఎవరిదో విషాదరాగం, సన్నటి నిట్టూర్పు...అరే! ఎవరది... అదేమిటి మొట్టమొదటిసారిగా పువ్వులా వికసించి! పతిదేవుని కాళ్ళముందు అర్పించుకోవలసిన వధువు... భర్త కాళ్ళపైబడి రోదించడమా?...ఏమిటో ఆ ఆతృత ఆ నల్లని మచ్చలు చుక్కలను తొలగించి జాలిగా గదిలోకి చూస్తున్నాయి. పున్నాగపువ్వులు బాధగా ముకుళించుకోపోతున్నాయి...మరి చంద్రు డెక్కడున్నాడో అతని జాడేలేదు.

వధువు చేతిలోని కాగితం వరుడి చేతలోనికి జారింది ...లోపలికి తొంగిచూస్తున్న మచ్చాలు మరింత నల్లనై ఆతృతిగా కాగితంలోకి చూస్తున్నాయి...వరుడి కళ్ళు కాగితంలోని అక్షరాలతో పరుగిడుతున్నాయ్.

శ్రీ... గారికి,

శ్రీవారికి అనె హక్కు నాకు లేదు...తొలిరేయి స్త్రీ జీవితంలో! మొదటిసారిగా విచ్చే నిండుపున్న మిరేయి!...ప్రతి పువ్వూ తన ప్రియునికి సర్వాన్ని అర్పించుకునె రాత్రి అది...కాని నేను నలిగిన పువ్వును ...పరీక్షలు రాసి, తల్లిదండ్రులదగ్గరకు వుల్లాసంగా తిరిగివస్తున్న నా మనసును...ఆ దారుణకాళ రాత్రి... నేనెక్కిన సెకండ్ క్లాస్ కంపార్ట్మెంటులో ఆ మసక చీకటిలో! ఓరాక్షస హస్తం పగులగొట్టింది!...పతితి నైన నా శరీరం మీకు ఎలా అప్పగించను?

అభాగిని,

మీదికాలేని సుశీల.

ఆ మసక వెలుతురుక్రమేణ నల్లదయ్యింది!...వరుడి ముఖాన్ని దట్టమైన మచ్చలు కాని, పున్నాగపువ్వులు కాని, సంపెంగలు కాని చూడలేకపోయాయి. నేనే ఆ రాక్షసుడ్ని "ఈ చేతులలోనే నేను ఆనాడు" ...ఈ మాటలు విన్న ఆ నల్ల మచ్చలు ఒక్కసారిగా కవ్వుమని! క్రిందపడిన సుశీలను చూసి భోరామని ఏడ్వసాగాయి...పున్నాగపువ్వులు రెండు టపటపాలు నూతిలోపడ్డాయి!....జాలిగామూల్గి....ఈబాధనంతా తనలో ఇముడ్చుకున్నాడు.

★

బనియన్ల తయారింపులో మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్_సరైన కొలత
★ విస్పా ఫైన్_సరైన కొలత
★ T.N.H స్పెషల్_సరైన కొలత
★ హాంక్ కాంగ్_(రీసైజు)
★ నైలాన్ బనియన్లు (రీసైజు)
T.N.H
TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హొజాయిసరీస్ తిరుపూరు_2